# జేఎన్‌టీయూ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్‌గా రఘురాం



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్‌గా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ప్రొఫెసర్ ఎ.రఘురాం నియమితులయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ రఘురాం గతంలో అదనపు కంట్రోలర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతిగా పనిచేశారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రఘురాంకు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు వసుమతి, ఇందిరారాణి, వెంకటేశ్వరరెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీటెక్‌లో ఇంటర్నల్ పరీక్షలకూ ఇంప్రూవ్‌మెంట్

## » జేఎన్‌టీయూ ఆర్25 నిబంధనల్లో మార్పు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ వర్సిటీ అనుబంధ, అఫిలియేటెడ్ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈసారి బీటెక్ ఫస్టియర్‌లో చేరుతున్న విద్యార్థులకు జేఎన్‌టీయూ తీపికబురు చెప్పింది. ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు తమ మార్కులను మెరుగుపరచుకునే వెసులుబాటు కల్పిస్తోంది. వర్సిటీ అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం కొత్తగా రూపొందించిన (ఆర్25) నిబంధనల్లో ఈ అంశాన్ని చేర్చారు. గతంలో ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే ఇంప్రూవ్‌మెంట్ అవకాశం లేకపోవడంతో ఏళ్ల తరబడి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులను పూర్తి చేయలేకపోయేవారు. ఈ నేపథ్యంలో పూర్వవిద్యార్థుల నుంచి భారీగా అందిన విజ్ఞప్తుల మేరకు ఈ ఏడాది నుంచి అమల్లోకి తెచ్చే నిబంధనల్లో ఇంటర్నల్స్ ఇంప్రూవ్‌మెంట్ వెసులుబాటు కల్పించారు.

# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD

**Reutlingen University Knowledge Foundation,**
**Germany University of Kassel, Germany**

ENadu

UNIKASSEL VERSITÄT

KNOWLEDGE FOUNDATION

## *SPOT ADMISSION NOTIFICATION* Dt. 02.08.2025

All qualified candidates are in invited to attend the Spot admission counseling for admission into 5 1/2 Years International Integrated Bachelor's and Master's in Professional Software Engineering (IIBMP), 2 years International Masters Programme (IMP) in Professional Software Engineering to study in JNTUH and Knowledge Foundation of Reutlingen University, Germany and Double Degree Master of Science (DDMS) program in Renewable Energy and Energy Efficiency - Management, Engineering, and Application (REMENA) to study in JNTUH and University of Kassel, Germany for the academic year 2025-26 alongwith original certificates and Fee on 12.08.2025 at 10.00 am at JNTUH Admissions Section, Kukatpally, Hyderabad.

**Eligibility for IIBMP (5 1/2 Years):**

Candidates qualified Rank in JEE(Mains)-2025 with first class in(10+2) MPC stream (or) Candidates qualified Rank in TGEAPCET-2025 with first class in(10+2) MPC stream (or) Candidates with a minimum of first class in(10+2) MPC stream.

**Eligibility for IMP** candidates qualified in B.E./B.Tech. in CSE or its allied branches, **for DDMS** Candidates qualified in B.E./B.Tech.in Mech, EEE, Chemical, Automobile Engg., etc

- Candidates qualified Rank in GATE-2025 with first class in B.E./B.Tech. (or)
- Candidates qualified Rank in TGPGECET-2025 with first class in B.E./B.Tech (or)
- Candidates with a minimum of first class in B.E./B.Tech..

**Tuition Fee:** First Semester Tuition Fee of Rs.1,25,000/- for IIBMP First Semester Tuition Fee of Rs.3,00,000/- for IMP/DDMS

**Registration Fee:** Rs.3000/-

For more details: Directorate of Admissions, JNTUH, Mobile: +91-9154251965, Coordinator, KFRU, KASSEL Universities, Email: innovations@indoeurosync.com, Mobile: +91-8520891128.

DIPR R.O.No.5881-PP/CL/ADVT/1/2025-26, Dt.01-8-2025 Sd/- **REGISTRAR**

# బీటెక్ సీట్ల రద్దుకు నేటి వరకు గడువు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో బీటెక్ సీట్లు పొంది ఇప్పటికే ఫీజు చెల్లించిన వారు...సీట్లను రద్దు చేసుకోవడానికి శనివారం అర్ధరాత్రి వరకు గడువు ఉంది. సీట్లు కావాలనుకున్న వారు ఫీజు చెల్లించే గడువు శుక్రవారం అర్ధరాత్రితో ముగిసింది. వారు ఆయా కళాశాలలకు వెళ్లి ఒరిజినల్ టీసీ, ఇతర జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ సీటు రద్దు చేసుకోవాలంటే శనివారం అర్ధరాత్రి వరకు అవకాశం ఉంటుంది. చెల్లించిన మొత్తం ఫీజును వారికి తిరిగి ఇస్తారు. రెండో విడతలో సీటు వచ్చిన వారికి చివరి విడతలో పాల్గొనే అవకాశం ఉండదు. ఇప్పటివరకు ఒకటి, రెండు విడతల్లో వెబ్ ఆప్షన్లు ఇచ్చినా సీట్లు దక్కని వారు, ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరై వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోని వారు, ఇప్పటివరకు కౌన్సెలింగ్‌లో పాల్గొనని కొత్త అభ్యర్థులు మూడో విడతలో పోటీపడొచ్చని అధికారులు తెలిపారు. చివరి విడత సీట్ల కేటాయింపు తర్వాత సీట్లను రద్దు చేసుకుంటే ఫీజు తిరిగి ఇవ్వరు.

# జేఎన్‌టీయూ-జర్మనీ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ నేడు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ-జర్మనీ వర్సిటీల ఎంవోయూ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం రెండో విడత కౌన్సెలింగ్ జరగనుంది. మూడు కోర్సులకు 97 దరఖాస్తులు రాగా 120 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఐదున్నరేళ్ల ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచ్‌లర్స్ అండ్ మాస్టర్స్ ఇన్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ కోర్సులో 60 సీట్లు ఉండగా.. 77 దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడత కౌన్సెలింగ్‌లో కేవలం 30 మంది సీట్లు పొందారు. రెండేళ్ల డబుల్ డిగ్రీ మాస్టర్ ఆఫ్ సైన్స్ (డీడీఎంఎస్) ప్రోగ్రాం ఇన్ రెన్యువబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ, ఇంటర్నేషనల్ మాస్టర్స్ ప్రోగ్రాం కోర్సుల్లో ఒక్క సీటు కూడా భర్తీ కాలేదు. వీటికి 2, 4 తేదీల్లో రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 12న స్పాట్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రవేశాల విభాగం డైరెక్టర్ డా. బి. బాలునాయక్ తెలిపారు.